# కనిపించవా.. కావాలనే వదిలేశారా..

**జగిత్యాల్ టౌన్, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి).**



జగిత్యాల పట్టణంలోని స్థానిక 25 వార్డులో తులసి నగర్ లో రహదారి పక్కనే ఉన్న మురుగు కాల్వలకు గత కొన్ని రోజుల క్రితం మురుగు కాలువ శుభ్రం చేయడానికి ఆ ఛాంబర్ ని ఓపెన్ చేసి, ఆ ఛాంబర్ ని అలాగే నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగింది. మూల మలుపు ప్రమాదకరంగా ఉంది ఛాంబర్ బిగించకపోవడంతో రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏదైనా జరగాలని జరిగితే ఎవరు దీనికి బాధ్యులు? మునిసిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం | 13 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3





## ఎన్నికల నియమావళికి అనుగుణంగా...

# విధులు నిర్వహించాలి

### పీవోల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి)**

ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ సీల్ విధానం డెమోను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి పవన్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్లు అమరేందర్ రెడ్డి, సంపత్, రజనీష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు.ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

# ఢిల్లీలో మంత్రులను,ఎంపీ లను కల్సిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి**



ధర్మపురి ఏమ్మెల్యే–ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఉదయం ఢిల్లీ చేరుకొని అక్కడ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ని కలిసి ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంకు వచ్చిన నవోదయ పాఠశాలను వేరే చోటుకు తరలించవద్దు, ఎట్టి పరిస్థితిలో కొనసాగించాలని దాని గురించి చర్చించి ఎంపీ కి వినతి పత్రం ఇవ్వగానే ధర్మపురి అరవింద్ సానుకూలంగా స్పందించడం జరిగింది.జవహర్ నవోదయ విద్యాలయన్ని ధర్మపురి మండలం నేరెళ్లలో కొనసాగింపు అంశం పైనా కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో చర్చించేందుకు ఢిల్లీ లోని పార్లమెంట్ భవన్ కు ప్రభుత్వ విప్– ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకున్నరు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు–కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి పుష్కరాలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని వినతి పత్రం ఇవ్వగానే బండి సంజయ్ తప్పకుండా ప్రత్యేక ప్రణాళిక నిర్వహించుకొని తప్పకుండా ధర్మపురి పుష్కరాలు ఘనంగా నిర్వహించుదం అని మాట ఇవ్వడం జరిగింది అని అన్నారు.

# కన్నుల పండుగగా సింగాపురం శ్రీనివాస కళ్యాణం..

**పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్..**

**హుజురాబాద్, ఫిబ్రవరి12, ( ప్రజాజ్యోతి ):**





హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు మంచి పంటలు పండాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన బుధవారం రోజున స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు.ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు.అనంతరం వేద పండితుల మంత్ర పఠనం ,వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది.కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని,ఉత్సవ విగ్రహాలకు,స్వామివారి,అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు.దేవాలయాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.వివాహ ఘట్టాలను,మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ,ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వొడితల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ 1104 ఎంప్లాయిస్ యూనియన్ 75 సంవత్సర వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ



*జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి).*

విద్యుత్ సంస్థ యందు 1950 సంవత్సరంలో స్థాపించబడిన 1104 యూనియన్ సుదీర్ఘ పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడి కార్మికుల హృదయాలలో చిరకాలం నిలిచి బుధవారం రోజున 75వ వసంతంలోకి అడుగుపెడుతూ ప్లాటినం జూబ్లీ సంబరాలు జరుపుకుంటున్న శుభ సందర్భంలో యూనియన్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొల్లె చరల్,రీజనల్ ప్రెసిడెంట్ దుండె దేవరాజ్, కోరుట్ల మెట్పల్లి డివిజన్ యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదల ఆకలి తీర్చడమే కోరుట్ల సేవాదల్ లక్ష్యం




*కోరుట్ల ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి*

కోరుట్ల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 30 వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అన్నం కూరలు మిగలగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కు విషయం తెలుపగా వెంటనే స్పందించి మిగిలిన అన్నం కూరలను పట్టణంలోని సుమారు 300 మంది నిరాశ్రయ నిరుపేదలకు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెగ్యరపు అభిషేక్,ఉరుమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సంతాన లక్ష్మి నరసింహ స్వామి వేడుకలు

*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి*



జగిత్యాల లోని నటరాజ చౌరస్తా వద్దగల సంతాన లక్ష్మీ నరసింహ స్వామి వేడుకలు భక్తుల నడుము వేద పండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నా రు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేశారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం

**– భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు.**

**★ కళ్యాణాన్ని కనులారా వీక్షించి తన్మయం చెందిన పట్టణ ప్రజలు.**

*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:*







జగిత్యాల పట్టణంలోని పురానిపేటలో 200 సంవత్సరాల క్రితం వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఘనంగా కల్యాణాన్ని జరిపించారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 12 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున స్వామి వారి కళ్యాణాన్ని ప్రజల కనుల విందుగా కల్యాణ వేదికపై ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఉపాసకులు శ్రీ ఆరుట్ల పూర్ణచంద్ర చార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున ఉదయత్ పూర్వం శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి మూల విరాట్ కి భక్తుల చే పంచామృతలతో అభిషేకం నిర్వహించారు తదుపరి భక్తులతో కలిసి స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలోని కళ్యాణ మండపంలో కి తీసుకువచ్చి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం 11 గం లకు కన్నుల పండగగా వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగ0గా మహిళలు తీసుకువచ్చిన ఒడిబియ్యాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాదా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కన్నుల పండుగగా తాటిపెల్లి రథోత్సవం**

**–అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**–హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవనరెడ్డి**







*జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి*

జగిత్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి 41వ బ్రహ్మోస్తవాల జాతర బుధవారం ముగిసింది ఫిబ్రవరి 8 నుండి ఫిబ్రవరి 12 వరకు అయిదు రోజుల గా స్వామివారి బ్రహ్మోస్తవాల ఘనంగా నిర్వహించారు చివరి రోజు బుధవారం న స్వామివారి కి రథోత్సవం, గోపాలకాలువలు ,హోమం , దీపోస్తవం లను నిర్వహించారు ఈ కార్యక్రమంలో చివరి రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరు అయ్యారు మాఘ పౌర్ణమి రోజున రథోత్సవం ను జరిపారు విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమంను చేశారు తదుపరి సాయంత్రం ఘనంగా రథోత్సవం ను నిర్వహించారు ఈ రథోత్సవం నకు గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరు అయ్యారు . ఈ అయిదు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు,ఆలయం భూదాత బోనగిరి శివనాగయ్య వంశీకులకు ఆలయ ఉత్సవ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అరుదైనా రక్త దాతలకు శతమనం భవతి

**– కదలి వచ్చిన ఇద్దరు అరుదైనా రక్త దాతలు**

*కోరుట్ల ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి*



బైపాస్ సర్జరీ కి అత్యవసర పరిస్థితిలో కోరుట్ల నుండి కరీంనగర్ కు వెళ్లి రక్త దానం చేసి ప్రాణానికి అడ్డుగా నిలిచారు.దాదాపుగా వారం రోజుల నుండి రక్తం దొరకగా పోవడం వలన వాయిదా పడ్తున్న శాస్త్ర చికిత్స వీరిద్దరి రక్త దానంతో విజయవంతంగా ముగిసింది.ఎ నెగెటివ్ చాలా అరుదైనా రక్తంకోసం రోగి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు అమెర్ ఖాన్ ను రక్తం కావాలని కొరగా వెంటనే తమ గ్రూప్ సభ్యులైన ముహమ్మద్ అజీజ్ మరియు ముహమ్మద్ సుభాన్ ను రక్తం ఇవ్వమని కొరగా వెంటనే కోరుట్ల నుండి బయలు దేరి రక్త దానం చెయ్యడం జరిగింది.అజీజ్ దీనితో 26 వ సారి రక్త దానం చెయ్యడం జరిగింది.ముహ్మద్ సుభాన్ 18 వ సారి రక్త దానం చెయ్యడం విశేషం.సుభాన్ పాలు మార్లు ఉపవాస దీక్షలో సైతం రక్త దానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడాడు.రక్త దానం చేసిన ఇరువురిని కోరుట్ల సోషల్ సర్వీస్ సభ్యులు, కోరుట్ల రక్త దాతల సమూహం సభ్యులు, జగిత్యాల జిల్లా రక్త దాతల సమూహం సభ్యులు, సమాజిక కార్యకర్త రియాజుద్దీన్, షా ఖాన్, షాను, తదితరులు అభినందించారు.

# టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ను గెలిపించాలి

**ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి**

**టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**



*జమ్మికుంట, ఫిబ్రవరి12, ( ప్రజాజ్యోతి ):*

టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ను గెలిపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి పిలుపు నిచ్చారు..జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన టీపీటీఎఫ్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ విద్యా రంగం మీద, ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులను కోరారు . గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు..విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతామని అన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తామన్నారు. విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తారని, ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తారని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు..ఈ సమావేశంలో టీపీటీఎఫ్ నాయకులు మర్రి అవినాశ్, కొండపాక తిరుపతి,కోడిగూటి తిరుపతి, దొంత హరికిషన్, శీలం సారభద్రస్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**★ బిసిబిడ్డ,ప్రశ్నించే గొంతుక ప్రసన్న హరికృష్ణ..**

**★ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్..**



*చిగురుమామిడి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )*

చట్టసభల్లో ప్రశ్నించే గొంతుక,బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ కు తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అదిలాబాద్, కరీంనగర్,నిజాంబాద్ ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి ప్రసన్న హరికృష్ణ మాజీ ప్రొఫెసర్ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసేందుకు తనకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగాన్ని రాజీనామా చేసి,ఇంకా 19సంవత్సరాలు సర్వీస్ ఉన్న, విద్యారంగంలో ఉన్న సమస్యలపై కొట్లాడేందుకే పోటీ చేయడం జరుగుతుందన్నారు.ప్రసన్న హరికృష్ణ ఉన్నత విద్యావంతులు,బీసీ సామాజిక వర్గం కు చెందిన వారని,గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతోమంది విద్యార్థులకు తను అందించిన మెటీరియల్ ద్వారా,కోచింగ్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడానికి సహాయం చేశారని తెలిపారు.తెలంగాణ శాసన మండలికి ఎటువంటి సేవ ప్రజలకు చేయని వారు ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రధాన పార్టీలకు సంబంధించి ఎన్ని డబ్బులు ఇచ్చిన పట్టభద్రులు తీసుకుని,సేవ చేసెఅటువంటి సేవ భావం ఉన్న నాయకులను గెలిపించుకోవాల్సిందిగా పట్టభద్రులను కోరారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అరకొర నిధులు కేవలం ఏడు శాతం మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో విద్యాలయాలు బాగుపడాలంటే బడ్జెట్లో పదిహేను శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేటు రంగాలలో ఉద్యోగుల భద్రత,ఆరోగ్య భద్రత మెరుగు పడాలంటే ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలని బీసీ సంఘాల పక్షాన కోరడం జరుగుతుందన్నారు.ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ,ఓసి వర్గాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,సంగం రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి మల్లేశం,కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య, బీసీ నాయకులు తాళ్లపల్లి వెంకటేష్, హుస్నాబాద్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు కన్నోజు చొక్కా చారి, హుస్నాబాద్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్,ముంజ నారాయణ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కడురమణీయం శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం

**– భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు**

*జగిత్యాల ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని తులసినగర్ లో కొలువుదీరిన లక్ష్మి నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు స్వామి వారిని భక్తులతో ఊరేగింపుగా బయలుదేరి పూర వీధులలో ఊరేగుతూ ఆలయంలోని కల్యాణ మండపం లోకి తీసుకుని వచ్చి బుధవారం ఉదయం స్వామివారి కళ్యణ మహోత్సవం ను కన్నుల పండువగా వేదపండితుల సమక్షంలో కళ్యాణాన్ని నిర్వహించారు అనంతరం మహిళలు ఒడి బియ్యాల తో తరలివచ్చి స్వామి వారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఇంతటి మహోన్నత మైన కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ అర్చకులు అభి, కమిటి సభ్యులు గుమ్మల జనార్దన్ ,రమేష్ గుమ్ముల నర్సింహం , లక్ష్మణ్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.



# అంబర్పేట్ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



*జగిత్యాల అర్బన్,ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి).*

జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,రాధిక దంపతులు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు. గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కొరకు వినతి



*జమ్మికుంట, ఫిబ్రవరి12,( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట సబ్ డివిజన్ వీణవంక సెక్షన్ కార్యాలయ ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి లోకల్ కోర్టు ఏర్పరచగా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కావాలని వంగ రామకృష్ణ వినతి పత్రం అందజేశారు.. పోల్స్ వేసి 3 నెలలుగా ఎదురుచూస్తున్న రైతులకు ఇంకా ట్రాన్స్ఫార్మర్లు బిగించకపోవడంతో పంట పొలాలకు వాడే మోటర్లు కాలిపోతున్నాయని త్వరగా ట్రాన్స్ఫార్మర్లు అందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్ వి గోపాల చారి ని కోరారు..వారు సానుకూలంగా స్పందించి త్వరగా ట్రాన్స్ఫార్మర్లు రైతులకు అందించాలని హుజూరాబాద్ డి ఈ లక్ష్మారెడ్డి కి,ఇల్లందకుంట మండల ఏ ఈ సుష్మ కు ఆదేశాలు జారీచేశారని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఇంటి ఎదుట ధర్నా



*చిగురుమామిడి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )*

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండలో చింత చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి చెంచాల సంపత్(35) అనే యువ రైతు మృతి చెందడం వివాదాస్పదంగా మారింది.రేకొండ గ్రామానికి చెందిన గాదెపాక రాజా లింగయ్య అనే రైతుకు చెందిన చింత చెట్టు చింతకాయను అదే గ్రామానికి చెందిన బిల్లా చిలుకవ్వ అనే మహిళ తెంపడానికి సంపత్ ను పిలిచింది.చింత చెట్టు ఎక్కిన సంపత్ ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు,దళిత సంఘాలు చింత చెట్టు ఎక్కించిన మహిళ ఇంటి ఎదుట న్యాయం ఆందోళన చేపట్టారు.మృతి చెందిన సంపత్ కు భార్య ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారని,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చింత చెట్టు ఎక్కడం రాదని సంపత్ తెలిపిన ఉద్దేశపూర్వకంగానే మహిళ సంపత్ ను చింతచెట్టు ఎక్కించి ఆయన క్రిందపడి చనిపోవడానికి కారణమైందని కుటుంబ సభ్యులు,దళిత సంఘాల నాయకుల ఆరోపించారు. కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.చివరకు చింత చెట్టు ఎక్కించిన మహిళ, మృతుడి కుటుంబ సభ్యుల మధ్య రాజీ కుదరడంతో ఆందోళన విరమించారు.

# శుభ్రత లోపించిన జగిత్యాల బస్ స్టాండ్

*జగిత్యాల, ఫిబ్రవరి12,ప్రజా జ్యోతి*

జగిత్యాల న్యూ బస్ స్టాండ్ ఔట్ గేట్ మూత్రశాలల వద్ద చుట్టూ ప్రక్కన వాళ్ళు, పలు హోటల్స్ వారు వారి వారి మిగిలిన వ్యర్థ పదార్థాలను బస్టాండ్ లో వేసిన కానీ పట్టించుకునే నాధులే కరువైనారు అలాగే ఎక్కడ పడితే అక్కడ ద్విచక్రవాహనా లు పార్కింగ్ చేస్తూన్నా కానీ అధికారులు పట్టించుకోవడం లేదు, ఇలా పరి శుభ్రంగా, మురికి కూపంగా ఉండటం వల్ల వచ్చి పోయే ప్రయాణికుల కు ఇబ్బంది కరంగా మారింది అని ప్రయాణికులు వాపోతున్నారు తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

